సామాన్యుడి ఆయుధం

# తెలంగాణ ప్రభ

శనివారం, ఆగస్టు 17, 2024

డిజిటల్

WANTED

సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్: 99854 44342



## ఒంటెల కాపరి ఎడారి లొకేషన్ గుర్తింపు!

- కువైట్ వీసాతో సౌదీలో పనిచేయిస్తున్న అరబ్బు యజమాని
- అతన్ని ఎడారి నుంచి రక్షించడానికి కువైట్, సౌదీలలోని ఇండియన్ ఎంబసీల ఉమ్మడి ఆపరేషన్

3 లో

తెలంగాణ ప్రభ (నిర్మల్) : ఇటీవల సెల్ఫీ వీడియోతో సంచలనం సృష్టించిన ఏడారి లోని ఒంటెల కాపరి కథ మలుపులు తిరుగుతున్నది. నిర్మల్ జిల్లా ముధోల్ మండలం రువ్వి గ్రామానికి చెందిన లంబడా గిరిజనుడు రాథోడ్ నాందేవ్ ఇంటిపని వీసాపై కువైట్ కు వెళ్లగా అక్కడి అరబ్బు యజమాని అతన్ని అక్రమంగా దేశగా సరిహద్దు దాటించి సౌదీ అరేబియా ఎడారికిలో ఒంటెల కాపరిగా పని చేయించుకుంటున్న విషయం ఇటీవల వెలుగు చూసిన విషయం తెలిసిందే. ఈ మేరకు నాందేవ్ భార్య లక్ష్మి భారత విదేశాంగ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు.

తెలంగాణ ప్రభ (కరీంనగర్) : కేంద్ర మంత్రి బండి సంజయ్ అసలు విదేశాంగ విధానం అంటే ఏంటో తెలుసుకొని మాట్లాడాలని, సంచలనాల కోసం అవాకులు, చవాకులు పేల్చడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు హెచ్చరించారు. బండి సంజయ్ రాహుల్ గాంధీ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం వెలిచాల రాజేందర్ రావ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. చైనా విధానం, విదేశాంగ విధానం పై నీకు ఏమైనా పరిజ్ఞానం ఉందా..? రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేయడంలో ఆంతర్యం ఏమిటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. అసలు గాంధీ కుటుంబం గురించి నీకేం తెలుసు అని బండి సంజయ్ కుమార్ ను ప్రశ్నించారు. రాహుల్ గాంధీ చైనా మద్దతుగా వ్యవహరిస్తున్నారని పేర్కొనడం బండి సంజయ్ అవివేకానికి, అజ్ఞానానికి నిదర్శనం అని మండిపడ్డారు. 1962లో చైనాకు ఇండియాకు యుద్ధం ఎందుకు జరిగిందో తెలుసా..? అప్పటి ప్రధానిగా వ్యవహరించిన జవహర్లాల్ నెహ్రూ చైనాను ఎలా తిప్పి కొట్టారో తెలుసా.. ? కనీస పరిజ్ఞానం లేకుండా చరిత్ర తెలుసుకోకుండా మాట్లాడితే జనంలో నవ్వుల పాలు కావడం ఖాయమని హితవు పలికారు.

- అవగాహన రాహిత్యంతో అవాకులు, చవాకులు పేల్చకు..
- రాహుల్ గాంధీకి క్షమాపణలు చెప్పాలి..
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఫైర్



2 లో..

## బండి.. విదేశాంగ విధానం
# అంటే ఏంటో తెలుసుకో

## జిల్లా క్లాత్ బ్యానర్ ప్రింటింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ధ్యావనపల్లి పండరీనాథ్

తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) : రాజన్న సిరిసిల్ల జిల్లా క్లాత్ బ్యానర్ ప్రింటింగ్ అసోసియేషన్ అధ్యక్షులుగా ద్యావనపల్లి పండరినాథ్ ఎన్నికయ్యారు.శుక్రవారం స్థానిక నెహ్రూనగర్‌లోని అంబా భవాని ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యవర్గ నూతన అధ్యక్షుడిగా ధ్యావనపల్లి పండరినాథ్, ఉపాధ్యక్షులుగా కుసుమ కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కుందన విష్ణు, కోశాధికారిగా కుసుమ కమలాకర్, కార్యదర్శిగా బూర నరేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా క్లాత్ బ్యానర్ ప్రింటింగ్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యెల్ది చక్రపాణి, గుండేటి రాజేశం, యెక్కలి దేవి శ్రీనివాసు, కోడం వెంకటేశం, గుండేటి వేణు, ఎక్కలదేవి లక్ష్మినర్సు సభ్యులు పాల్గొన్నారు.





3 లో..

# టార్గెట్ సెప్టెంబర్ 30

## ఆ లోగా సీఎంఆర్ లక్ష్యం పూర్తి చేయాలి

రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) : సీఎంఆర్ లక్ష్యం సెప్టెంబర్ 30వ తేదీలోగా పూర్తి చేయాలని అదనపు కలెకర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. 2023-24 ఖరీఫ్ సీజన్ సీఎంఆర్ రా రైస్ లక్ష్యం పై జిల్లాలోని రైస్ మిల్లర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో అదనపు కలెక్టర్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.



## గోమాత పూజ

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ ఆలయంలో జరుగుతున్న చండీ మహా యాగం లో భాగంగా శుక్రవారం గోమాత పూజ నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు గోలి వెంకట రమణ దంపతులు పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో పద్మ పురోహితులతో పాటు పద్మశాలి సంఘం పెద్దలు పాల్గొన్నారు.



## యువకుడి ఆత్మహత్య

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** ఆర్థిక ఇబ్బందులతో యువకుడుబలవన్మరణం చెందిన సంఘటన సిరిసిల్లలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొండ కరుణాకర్(30) ఆటో మొబైల్ షాప్ నిర్వహిస్తూ ఉన్నాడు. ఇటీవల ఆర్థిక ఇబ్బందుల్లో కురుకుపోవడంతో కర్ణాకర్ మనస్థాపంతో ఉరి వేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. మృతుని తండ్రి మరమగ్గాల పరిశ్రమలో ఆసామిగా కొనసాగుతున్నాడు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.




## కోటగిరిలో బంద్ ప్రశాంతం


**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని హిందూ సంఘాల ఐక్య వేదిక పిలుపుమేరకు బంగ్లాదేశ్ లోని హిందువులపై దేవాలయాలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ,హిందువులకు మద్దతుగా కోటగిరిలోని దుకాణ సముదాయాలను,విద్య సంస్థలు,హోటలు బందు పాటించి హిందు సంఘాల నాయకులకు మద్దతు తెలిపారు అనంతరం హిందూ సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శాంతియుతంగా నిరాసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల నవీన్,ఉమాకాంత్ దేశాయ్, శ్రీనివాస్, రాజు, భూమయ్య, సతీష్ ,హనుమాన్లు, సాయిలు, గంగాధర్ ,శ్రీకాంత్, సంజీవ్, రమేష్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ రంకెలు వేయడం కాదు

# విదేశాంగ విధానం అంటే ఏంటో తెలుసుకో

- అవగాహన రాహిత్యంతో అవాకులు, చవాకులు పేల్చకు..
- రాహుల్ గాంధీకి క్షమాపణలు చెప్పాలి..
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఫైర్

**తెలంగాణ ప్రభ (కరీంనగర్) :** కేంద్ర మంత్రి బండి సంజయ్ అసలు విదేశాంగ విధానం అంటే ఏంటో తెలుసుకొని మాట్లాడాలని, సంచలనాల కోసం అవాకులు, చవాకులు పేల్చడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్‌రావు హెచ్చరించారు. బండి సంజయ్ రాహుల్‌గాంధీపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం వెలిచాల రాజేందర్ రావ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. చైనా విధానం, విదేశాంగ విధానం పై నీకు ఏమైనా పరిజ్ఞానం ఉందా..? రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేయడంలో ఆంతర్యం ఏమిటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. అసలు గాంధీ కుటుంబం గురించి నీకేం తెలుసు అని బండి సంజయ్ కుమార్ ను ప్రశ్నించారు. రాహుల్ గాంధీ చైనా మద్దతుగా వ్యవహరిస్తున్నారని పేర్కొనడం బండి సంజయ్ అవివేకానికి, అజ్ఞానానికి నిదర్శనం అని మండిపడ్డారు. 1962లో చైనాకు ఇండియాకు యుద్ధం ఎందుకు జరిగిందో తెలుసా..? అప్పటి ప్రధానిగా వ్యవహరించిన జవహర్లాల్ నెహ్రూ చైనాను ఎలా తిప్పి కొట్టారో తెలుసా.. ? కనీస పరిజ్ఞానం లేకుండా చరిత్ర తెలుసుకోకుండా మాట్లాడితే జనంలో నవ్వుల పాలు కావడం ఖాయమని హితవు పలికారు. దేశం కోసం ఇందిరాగాంధీ తన బాడీగార్డ్ల చేతిలో హత్యకు గురయ్యారని, అలాగే రాజీవ్ గాంధీ ఎల్ టి టి ఈ మిలిటెంట్ల చేతిలో చనిపోయారని గుర్తు చేశారు. దేశం కోసం తమ ప్రాణాలనే బలిదానం చేసిన గాంధీ కుటుంబం పై అవాకులు, చవాకులు పేల్చడం మానుకోవాలని హెచ్చరించారు. వాస్తవానికి లడ్డక్ లోని కొన్ని ప్రాంతాలను చైనా ఆక్రమించిందని పార్లమెంట్లో రాహుల్ గాంధీ ప్రకటన చేశారని, మీడియా కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించిందని ఆరోపించారు. ఆక్రమణపై చర్చిద్దామని రాహుల్ గాంధీ పట్టుబడితే మోడీ పారిపోయారని విమర్శించారు. ఒక్క అంగుళం కూడా ఆక్రమణకు గురికాలేదని మోదీ చెప్పడం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు. లడ్డక్ లో కొన్ని ప్రాంతాలను చైనా ఆక్రమించిందని తేల్చిన రాహుల్ గాంధీ మరి బాంగ్లాదేశ్ విషయంలో రాహుల్ గాంధీ చైనాకు మద్దతుగా ఎలా వ్యవహరిస్తారని ప్రశ్నించారు. చరిత్ర తెలుసుకోకుండా కనీస పరిజ్ఞానం లేకుండా సంచలనాల కోసం నోటికి ఏది వస్తే అది మాట్లాడితే ప్రజల్లో బండి సంజయ్ చులకన అవుతారని పేర్కొన్నారు. చైనాకు మద్దతుదారులు ఎవరో మీకు తెలవదా బండి సంజయ్ అని ప్రశ్నించారు. మద్దతుగా ఎవరు వ్యవహరిస్తున్నారో నీకు అర్థం కాలేదా అని పేర్కొన్నారు. బంగ్లాదేశ్ కు స్వాతంత్రం తీసుకురావడానికి ఆనాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ కీలకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. 1971లో అప్పటి జన సంగ్ నేత అటల్ బిహారీ వాజ్పేయి ఇందిరాగాంధీని పార్లమెంట్ సాక్షిగా దుర్గామాత అని కీర్తించారని తెలిపారు. ఇది కూడా బండి సంజయ్‌కి తెలియకపోవడం విచారకరమని పేర్కొన్నారు. దేశంలో రాజకీయ పార్టీల మధ్య వైరుధ్యం ఉండడం సహజమని, దేశం కోసం అన్ని పార్టీలు ఏకం కావడం చరిత్ర నిరూపించిందని ఈ సత్యాన్ని బండి సంజయ్ గమనించకపోవడం దారుణమని చెప్పారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ అఖిల పక్ష సమావేశం హాజరయ్యారని, బంగ్లాదేశ్ విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాన్ని తాము సమర్థిస్తామని రాహుల్‌గాంధీ స్పష్టం చేశారని పేర్కొన్నారు. ప్రియాంక గాంధీ కూడా ఈ విషయంలో మాట్లాడరని తెలిపారు. ఇన్ని విషయాలు జరుగుతున్నా తెలుసుకోకుండానే రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనదిగా లేదని, ఆయనకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారతీయులు ఏ దేశంలో ఉన్న వారి సంక్షేమం,భద్రతా విషయంలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు. మోతిలాల్ నెహ్రూ ఆస్తులను పేదలకు పంచి ఇచ్చారని, స్వాతంత్ర పోరాటంలో దేశం కోసం జైలుకు సైతం వెళ్లారని తెలిపారు. స్వాతంత్ర పోరాటంలో జవహర్లాల్ నెహ్రూ కూడా జైలుకు వెళ్లారని గుర్తు చేశారు. బంగ్లాదేశ్ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు తెలిపిన రాహుల్ గాంధీ జాతీయతను అసలు శంకించాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. అసలు ఏ విషయంలో కనీస అవగాహన లేకుండానే మాట్లాడడం అలవాటుగా మారిందని, ఇది మార్చుకొని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని బండి సంజయ్ కి సూచించారు. కనీస పరిజ్ఞానం లేకుండా నాలుకకు ఏది వస్తే అది మాట్లాడడం తగదని, ప్రజలు కూడా నాలెడ్జ్ లేదని గమనిస్తున్నారని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.




## రుద్రూర్‌లో ఎస్సీ వర్గీకరణకు

# వ్యతిరేకంగా నిరసన

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** నిజామాబాద్ జిల్లాబాన్సువాడ నియోజకవర్గంలోని రుద్రూర్ మండల కేంద్రంలో మండల మాల మహానాడు నాయకులు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా నిరాసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమం సందర్భంగా దాసరి శ్యామ్ మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ చేయడం పట్ల మండలంలోని మాల మహానాడు నాయకులందరం వ్యతిరేకిస్తూ, సుప్రీంకోర్టు జడ్జిలపై మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కోర్టు తీర్పు రాగానే వర్గీకరణకు అమలు పరుస్తామని అనడం సిగ్గు చేటు అన్నారు. మాదిగ ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డి కలవడం సన్మాన సభలు ఏర్పాటు చేసుకోవడం బాధాకరమన్నారు. అసెంబ్లీలో మాల ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఎస్సీ వర్గీకరణ తీర్పు పై వ్యతిరేకించాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల ఎమ్మెల్యేల , ఎంపీల ఇంటికి ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు పరిచినచో గతంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు పట్టిన గతే పడుతుందన్నారు. ఖబర్దార్ రేవంత్ రెడ్డి ఖబర్దార్ అని హెచ్చరించారు. గ్రామాలలో కాంగ్రెస్ నాయకులకు తిరుగనివ్వమన్నారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి నిరడి ఈశ్వర్, మండల నాయకులు దాసరి శ్యామ్, బేగరి నవీన్, మాజీ వైస్ ఎంపిపి నాట్కరి సాయిలు, గొర్ల కిషోర్, బండారి చరణ్, బేగారి రాము, పోతురాజు లింగం భాస్కర్, వివిధ గ్రామాల అంబేద్కర్ సంఘ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కోటగిరిలో ఆక్యు ప్రెషర్, మాగ్నెటిక్ కిత్స శిబిరం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రం లో లైన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ కోటగిరి వారి ఆధ్వర్యంలో తెల్ల రవి యువసేన సహకారంతో ప్రాథమిక వ్యవసా య పాత సహకార సంఘంలో ఆక్యుప్రెషర్, వివిధ వ్యాధులకు శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమం 16 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించ డం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభాని కి విచ్చేసిన గ్రామ పెద్దలు గంగాధర్ దేశాయ్, పోలా విట్టల్ సెట్, పోలా అశ్విన్ సెట్, మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్, రవి అన్న యువసేన నిర్వాహకులు తెల్ల రవికుమార్ కొల్లూరి కిషోర్, శ్రీధర్ బాబు, కొల్లూరి ర మేష్, మాశెట్టి నరసయ్య సెట్, జుబేర్, బాబు ఖాన్, మాజి ఎంపీటీసీ సలీం, వేముల నవీన్, సాయి ప్రసాద్, శ్రీనివాస్, రాయల్ అరుణ్ గౌడ్, బీర్కుర్ శ్యామ్, నార్ల శివ శ్రీనివాస్, రుద్రంగి సందీప్, నాగరాజు, వర్షిత్, మహమ్మద్ అలీ, లయన్ హనుమంతరావు, పెద్దకాపు శ్రీకాంత్, వినోద్ పటేల్, బర్ల అర్పిత్ పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 30లోగా సీఎంఆర్ లక్ష్యం పూర్తిచేయాలి

### రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** సీఎంఆర్ లక్ష్యం సెప్టెంబర్ 30వ తేదీలోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. 2023-24 ఖరీఫ్ సీజన్ సీఎంఆర్ రా రైస్ లక్ష్యం పై జిల్లాలోని రైస్ మిల్లర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో అదనపు కలెక్టర్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2023-24 ఖరీఫ్ సీజన్ 1,34,861 క్వింటాళ్ల రా రైస్ ఇవ్వాల్సి ఉండగా, ఇప్పటిదాకా 63,742 క్వింటాళ్లు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎఫ్ సీ ఐ) సివిల్ సప్లై శాఖలకు అప్పగించడం జరిగిందని వెల్లడించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లందరూ వారికి కేటాయించిన ధాన్యాన్ని వచ్చేనెల 30వ తేదీలోగా ఎఫ్ సీ ఐ, సివిల్ సప్లై కి సీఎంఆర్ రైసు రా రైస్ అందజేయాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో గడువు పెంచరని స్పష్టం చేశారు.

అనంతరం జిల్లాలోని మిల్లుల వారిగా ఇచ్చిన లక్ష్యం వారు పూర్తి చేసిన ఉత్పత్తి వివరాలు వెల్లడించారు. ఇప్పటివరకు రా రైస్ ఇవ్వడంలో వెనుకబడిన మిల్లులను గుర్తించి వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని, ఆయా మిల్లులను నిత్యం తనిఖీ చేయాలని అధికారులు ఆదేశించారు. సీఎంఆర్ ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించే రైస్ మిల్లులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైస్ మిల్లర్లు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని రా రైస్ మిల్ యజమానులందరూ సమన్వయంతో ప్రభుత్వం అందించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని వివరించారు. గన్ని బ్యాగులు సమస్యను పరిష్కరించాలని రైస్ మిల్లుల యజమానులు అదనపు కలెక్టర్ ను కోరారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ జితేంద్ర ప్రసాద్, డీటీలు తదితరులు పాల్గొన్నారు.



## ధరణి దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** ధరణిలో దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ చూపి, ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. ధరణి దరఖాస్తులపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్లో సిరిసిల్ల, వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లతో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ లు రమేష్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఓట్లతో గెలిచి.. వారినే అవమానిస్తవా?

### కేటీఆర్ వ్యాఖ్యలపై మహిళా కాంగ్రెస్ ఆగ్రహం క్షమాపణ చెప్పాలని డిమాండ్



**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహిళలను చులకన చేస్తూ చేసిన వ్యాఖ్యలపై మహిళ కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సౌకర్యం కోసం ఫ్రీ బస్ తోపాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుంటే ఓర్వలేకే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేయడంపై మండిపడ్డారు. 50% పైగా ఉన్న మహిళలు ఓటు వేస్తేనే గెలిచిన కేటీఆర్ ఆ మహిళలని అవమానిస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం మహిళల్లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కామిని వనిత, వెలుమల స్వరూప, మడుపు శ్రీదేవి పలువురు నాయకురాలు పాల్గొన్నారు.



## రవాణశాఖ టాక్స్‌లపై అవగాహన ప్రదర్శన

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** నిర్ణీత సమయంలో వాహనాల టాక్స్‌లు బకాయిలు చెల్లించాలని కోరుతూ తెలంగాణ సాంస్కృతి సారధి ఆధ్వర్యంలో కళాకారులు అవగాహన ప్రదర్శనలు నిర్వహించారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణంలో తంగళ్ళపల్లి మండల కేంద్రంలో రవాణా శాఖ నిర్వహించిన కళ ప్రదర్శనల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. సాంస్కృతిక సారధి రాజన్న సిరిసిల్ల జిల్లా టీం లీడర్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కళాకారులు శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, గుగ్గిళ్ళ పరశురాములు, వంతడుపుల గణేష్ లు ప్రజలకు అవగాహన కలిగేలా ప్రదర్శనలు నిర్వహించారు.

# ఒంటెల కాపరి ఎడారి లొకేషన్ గుర్తింపు!

- కువైట్ వీసాతో సౌదీలో పనిచేయిస్తున్న అరబ్బు యజమాని
- అతన్ని ఎడారి నుంచి రక్షించడానికి కువైట్, సౌదీలలోని ఇండియన్ ఎంబసీల ఉమ్మడి ఆపరేషన్

**తెలంగాణ ప్రభ (నిర్మల్) :** ఇటీవల సెల్ఫీ వీడియోతో సంచలనం సృష్టించిన ఏడారి లోని ఒంటెల కాపరి కథ మలుపులు తిరుగుతున్నది. నిర్మల్ జిల్లా ముధోల్ మండలం రువ్వి గ్రామానికి చెందిన లంబడా గిరిజనుడు రాథోడ్ నాందేవ్ ఇంటిపని వీసాపై కువైట్ కు వెళ్లగా అక్కడి అరబ్బు యజమాని అతన్ని అక్రమంగా దేశగా సరిహద్దు దాటించి సౌదీ అరేబియా ఎడారికిలో ఒంటెల కాపరిగా పని చేయించుకుంటున్న విషయం ఇటీవల వెలుగు చూసిన విషయం తెలిసిందే. ఈ మేరకు నాందేవ్ భార్య లక్ష్మి భారత విదేశాంగ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. బాల్కొండ మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ ఈ విషయాన్ని టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి తో కలిసి ఎంబసీతో సహా సంబంధిత అధికారులు దృష్టికి తీసికెళ్లారు.

రాథోడ్ నాందేవ్ సౌదీ అరేబియా ఈస్ట్రన్ ప్రావిన్స్ లోని ఖఫ్జి పట్టణం సమీపంలోని ఎడారిలో ఉన్నట్లు తెలుస్తున్నది. నాందేవ్ వాట్సాప్ లో తన లొకేషన్ మ్యాపును అతని భార్య లక్ష్మి కి షేర్ చేయడంతో ఈ విషయం రూఢి అయ్యింది. కువైట్ సిటీ కి 110 కి.మీ. దూరంలో అల్ వఫ్రా అనే పట్టణం ఉంది. అల్ వఫ్రా నుంచి 50 కి.మీ. దూరంలో సౌదీ ఆరేబియా లోని పర్షియన్ గల్ఫ్ సముద్ర తీరంలో ఖఫ్జి అనే పట్టణం ఉంది. కువైట్ వీసా కలిగిన భారతీయుడిని సౌదీ అరేబియా భూభాగం నుంచి రక్షించడంలో కొన్ని సాంకేతికమైన, న్యాయపరమైన చిక్కులున్నాయి. కువైట్ లోని ఇండియన్ ఎంబసీ, సౌదీ అరేబియా రాజధాని రియాద్ లోని ఇండియన్ ఎంబసీలు ఈ కేసులో సమన్వయంతో పనిచేస్తున్నాయి. ఢిల్లీ లోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సూచనల మేరకు కువైట్, సౌదీ ప్రభుత్వాలను సంప్రదిస్తూ అడుగులు వేస్తున్నారు. అనుమతి లేకుండా, పొరపాటున దేశాల సరిహద్దులు దాటినప్పుడు అనుసరించాల్సిన అంతర్జాతీయ నిబంధనలకు అనుగుణంగా స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ఎస్ఓపి) ను పాటిస్తూ నాందేవ్ ను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారు.

ఇదిలా ఉండగా టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి వాట్సాప్, ఐఎంఓ ద్వారా సౌదీ లో ఉన్న ఒంటెల కాపరి రాథోడ్ నాందేవ్ తో మాట్లాడి ఓదార్చి, ధైర్యం చెప్పిన సందర్భంగా అతని ఎడారి జీవితం ఇతర విషయాల గురించి వివరించాడు. ఉదయం 6 నుంచి 11 వరకు 40 ఒంటెలను ఎడారిలో తిప్పడం. తర్వాత వాటిని గ్రీన్ టెంట్ (కొట్టం) లోకి తీసుకవచ్చి నీళ్లు, మేత ఇవ్వడం. తనతో పాటు ఉన్న ఉత్తర ప్రదేశ్ కు చెందిన రాజు అనే వ్యక్తి ఒంటెలకు దానా పెట్టడంలో సహాయం చేసి, ఒంటెల పాలు పితుకుతాడని నాందేవ్ వివరించాడు. తండ్రీ కొడుకులైన అరబ్బు యజమానులు పొద్దంతా తమను కనిపెట్టుకొని ఉంటారని, రెండు సార్లు జీపుతో ఢీ కొట్టారని, ఒకసారి కొట్టారని, ఆరోగ్యం బాగా లేకపోతే ఆసుపత్రికి తీసుకపోరని, తప్పించుకొని పారిపోయే ప్రయత్నం చేస్తే చంపేసే అవకాశం ఉందని వివరించాడు. ఒంటెలు అనారోగ్యం పాలైతే మాత్రం వెంటనే వెటర్నరీ వైద్య సిబ్బందిని పిలిపిస్తారని అన్నాడు.

తన యజమాని నెలకు రూ.20 వేల జీతం చొప్పున ప్రతి మూడు నెలలకు ఒకసారి తన కుమారుడి బ్యాంక్ అకౌంట్ కు డబ్బులు పంపిస్తారని తెలిపాడు. డిగ్రీ పూర్తి చేసిన తన కూతురికి ఇటీవల పెళ్లి అయిందని, ఆ పెళ్లికి తాను హాజరు కాలేకపోయానని ఆవేదన చెందాడు. డిచపల్లి లోని తెలంగాణ యూనివర్సిటీలో తన కుమారుడు ఎమ్మె చదువుతున్నాడని పిల్లల భవిష్యత్ కోసం ఎంత కష్టమైనా భరించానని నాందేవ్ చెప్పాడు. గత ఎనిమిది నెలలుగా ఒంటెలతో అనుబంధం ఏర్పడిందని ముఖ్యముగా పిల్ల ఒంటెలను వదిలి వెళ్లడం బాధ కలిగించే విషయం, కానీ యజమాని హింసలు, అతి వేడిని, పని ఒత్తిడిని భరించడం కష్టముగా ఉందని నాందేవ్ అన్నాడు. ఎప్పుడు ఇండియాకు చెరుకుంటానో అని రోజులు లెక్క పెడుతున్నానని అన్నాడు.



## కాంగ్రెస్‌లోకి దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడి చేపడుతున్న సంక్షేమ పథకాలు రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా సీఎం పాలన దక్షతకు ఆకర్షితులై దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కొలను హనుమంత రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి,బొంగునూరి శ్రీనివాసరెడ్డి, బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, ఆకుల ప్రేమ్, కుమార్, యాదవ్, శివకుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ చలనచిత్ర

# పురస్కారాలు

భారతీయ చలనచిత్ర రంగంలో ప్రతిష్ఠాత్మకంగా భావించే జాతీయ చలన చిత్ర అవార్డులను శుక్రవారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దేశవ్యాప్తంగా అన్ని భాషల్లో నిర్మించిన ఉత్తమ చిత్రాలు, నటీనటులు, ఆయా చిత్రాలకు పనిచేసిన వివిధ ఉత్తమ సాంకేతిక నిపుణుల పేర్లను ఎంపిక చేస్తూ కేంద్రం ఈ జాబితాను ప్రకటించింది. 70వ జాతీయ చలనచిత్ర అవార్డులలో ఉత్తమ తెలుగు చిత్రంగా 'కార్తికేయ 2' నిలిచింది. ఉత్తమ కన్నడ సినిమాగా 'కేజీఎఫ్-2' ఎంపికైంది. ఉత్తమ హిందీ చిత్రంగా గుల్‌మొహర్ నిలిచింది. ఉత్తమ తమిళ సినిమాగా పొన్నియన్ సెల్వన్ అవార్డు గెలుచుకుంది. వివిధ కేటగిరిలలో తెలుగు సినిమాలు, సాంకేతిక నిపుణుల హవా కొనసాగింది.

ఉత్తమ చిత్రం (తెలుగు): కార్తికేయ 2
ఉత్తమ చిత్రం (హిందీ): గుల్ మొహర్
ఉత్తమ చిత్రం (కన్నడ) : కేజీఎఫ్ 2
ఉత్తమ చిత్రం (ఒడియా): దమన్
ఉత్తమ చిత్రం (మలయాళం): సౌది వెళ్లక్క సీసీ 225/2009
ఉత్తమ చిత్రం (మరాఠీ): వాల్వీ (ది టెర్మైట్)
ఉత్తమ చిత్రం (బెంగాళీ): కబేరి అంతర్ధాన్
ఉత్తమ చిత్రం (తమిళం): పొన్నియిన్ సెల్వన్ - 1
ఉత్తమ చిత్రం (పంజాబీ): బాగీ డి దీ
ఉత్తమ కొరియోగ్రాఫర్ : జానీ మాస్టర్, సతీష్ కృష్ణన్ 'తిరుచిత్రాంబళం' (తమిళ్)
స్పెషల్ మెన్షన్ : గుల్‌మోహర్ (హిందీ), నటుడు: మనోజ్ బాజ్‌పాయ్; కదికన్ (మలయాళం), సంగీత దర్శకుడు: సంజోయ్ సలీల్ చౌదురి
ఉత్తమ సినిమాటోగ్రాఫీ: పొన్నియన్ సెల్వన్-1
ఉత్తమ నటుడు : రిషబ్ శెట్టి (కాంతారా)
ఉత్తమ హీరోయిన్ : నిత్య మీనన్ (తిరుచ్చిత్రంబలం)
బెస్ట్ డైరెక్టర్ : సూరజ్ (ఉంచాయ్)
బెస్ట్ యాక్ట్రెస్ : మానసి పరేఖ్ (కచ్ ఎక్స్‌ప్రెస్)
బెస్ట్ మ్యూజిక్ : ప్రీతమ్ (బ్రహ్మాస్త్ర)
బెస్ట్ లిరిక్స్: ఫౌజా (హరియాన్వీ), రచయిత: నౌషద్ సదర్ ఖాన్
బెస్ట్ ఎడిటింగ్, బెస్ట్ సినిమా: ఆటంకి (మలయాళ)
బెస్ట్ యాక్షన్ డైరక్షన్: అన్బరివు (కేజీయఫ్ 2)
ఉత్తమ సంగీతం (నేపథ్యం): పొన్నియిన్ సెల్వన్ - 1 (తమిళ్),
సంగీత దర్శకుడు: ఏఆర్ రెహమాన్
బెస్ట్ మేకప్: అపరాజితో (బెంగాళీ),
ఆర్టిస్ట్: సోమనాథ్ కుందు
బెస్ట్ టివా ఫిల్మ్: సికాసిల్



